**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.15-06-2020న సోమవారం ఉదయం గం.11-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

1/6- సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 భూగర్భ మురుగునీటి పారుదల, సర్వీసుల, నిర్వహణ కొరకు కౌన్సిల్ వారు మంజూరు చేసిన సి.ఆర్.నెంబర్ 172, తేది. 29.06.2019 నందు **మొత్తము** రూ.58.32 లక్షలు మంజూరు చేసి ఉన్నారు. సదరు మొత్తము జూన్ 2020 వరకు వేతనము చెల్లించవచ్చును. కావున అధికారుల సూచన మేరకు జూలై 2020 నుండి జూన్ 2021 వరకు అంచనా తయారు చేసి ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్–2 ఎ.ఇ.-3 సెక్షన్ పరిధిలో గల భూగర్భ మురుగునీటి పారుదల రిపేర్లు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్–2 ఎ.ఇ.-3 సెక్షన్ పరిధిలోని గల భూగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్లు సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ వర్కర్లు సంఖ్య | నెలలు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | కేటగిరి – II (సెమి – స్కిల్డ్) | 26 | 12 | 15000.00 | 4680000.00 |
| | **మొత్తము** | **26** | | | **4680000.00** |
| | ఇ. యస్. ఐ. నిమిత్తము @ 3.25% | | | | 152100.00 |
| | ఇ.పి.యఫ్. నిమిత్తము @ 13.00% | | | | 608400.00 |
| | టెండర్ ప్రీమియం @ 5.00% | | | | 234000.00 |
| | **మొత్తము** | | | | **5674500.00** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.56,74,500.00 రూ.56.75 లక్షలు.

G.O.Rt.No.30 Dt: 18.01.2019 నందు కేటగిరి – II (సెమి – స్కిల్డ్) వర్కర్లకు Rs.15,000/- చెల్లించుటకు కావున సర్కిల్–2 పరిధిలో ఎ.ఇ-3 భూగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు 26 నెం.ల కేటగిరి – II (సెమి – స్కిల్డ్) కాంట్రాక్టు వర్కర్లు సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు జూలై 2020 నుండి జూన్ 2021 వరకు 12 నెలలకు సుమారు రూ.56.75 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసుల నిర్వహణకు అగు వ్యయము రూ.56.75 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ11-109041/2020)

2/7- ది.06.02.2020 న అహ్లాదీసు ఫారూక్ మసీదు D.No:10-104 ఫారూక్ నగర్ MG రోడ్డు నందు గల మసీదు కానూరు పంచాయితి పరిధి నందు వున్న దీనికి VMC వారి పరిధిలో వున్న UGD పైప్ లైన్ కు కనెక్షన్ కలపమని స్థానికులు మరియు మసీదు కమిటీ సభ్యులు కలసి లెటర్ ద్వారా అభ్యర్ధించుచున్నారు.

కావున ఈ మసీదుకు సంబంధించిన టాయ్లెట్ కు సంబందించిన మరియు వాడుక నీరు రోడ్ పై ప్రవహించుట వలన పాదచారులకి, ముసలి వారికి మరియు స్కూల్ పిల్లలకి ఇబ్బంది కలుగుచున్నది. ఈ మసీద్ మున్సిపల్ పరిధిలో లేనందున UGD కనెక్షన్ ఇచ్చుటకు అనుమతి కోరుచూ మరియు ఇప్పుడు VMC వారి పరిధి లో ఉన్న D.No:74-32-20 UGD కనెక్షన్ కొరకు వసూలు చేయబడు ఛార్జీలు అనగా నివాసేతర Donation చార్జీలు, రోడ్ కటింగ్ చార్జీలు, సూపర్ వైసింగ్ చార్జీలు మరియు 3 సం.లు డ్రైనేజ్ పన్నులు వసూలు చేయుటకు రూ.26,250/- అనుమతి కొరకు అధికారుల ముందు ఉంచటమైనది.

ఈ మసీదు మునిసిపల్ పరిదిలో లేనందున సెక్షన్ 143 of AP MUNICIPAL ACT అనుసరించి సదరు విషయమును కాన్సిల్ వారి అనుమతితో గవర్నమెంట్ వారి పర్మిషన్ కొరకు పంపవలసియున్నది. కావున ఈ విషయమును కాన్సిల్ ఆమోదం కొరకు అధికారుల ముందు ఉంచటమయినది.

ఈ క్రిందివి VMC వారి పరిధి లో UGD కనెక్షన్ కొరకు వసూలు చేయబడు **ఛార్జీలు**

**డొనేషన్ ఛార్జీలు**

| | | |
|---|---|---|
| మొదటి క్లోసెట్ | - | 10,000 |
| అడిషనల్ క్లోసెట్ | - | 8,000 |
| రోడ్ కట్టింగ్ ఛార్జీలు | - | 2,500 |
| సూపర్ వైసింగ్ చార్జీలు | - | 300 |
| అప్లికేషన్ చార్జీలు | - | 50 |
| 3సం:: లు డ్రైనేజ్ పన్నులు | - | 5,400 |
| **మొత్తము** | = | **26,250** |

(Rc.EE-3/108374/2020)

3/8- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Ms.No.60 Finance (PC and TA) Dept., dt.06-07-2019 నందు రివైజ్డు పే స్కేల్స్-2015లో నిర్దేశించిన విధముగా వేతనము పొందుచున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరియు అన్ని స్థానిక సంస్థల నందు పని చేయుచున్న ఉద్యోగులు మరియు ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు వారి బేసిక్ పే పై మధ్యంతర భృతిని 27% ది.01-07-2019 నుండి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

సదరు మంజూరు చేయబడిన మధ్యంతర భృతిని విజయవాడ నగరపాలక సంస్థలో పని చేయుచూ కార్పోరేషన్ నిధుల నుండి జీతము పొందుచున్న ఉద్యోగులకు, ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు మరియు టైం స్కేల్ యన్.యమ్.ఆర్ ఉద్యోగులకు వర్తింపజేసిన యెడల ఒక సం.మునకు షుమారుగా రూ.80.00 లక్షలు అదనముగా ఖర్చు అగును. వి.యం.సి. లో పని చేయుచున్న టైమ్ స్కేల్ ఉద్యోగులు వారి యొక్క అర్జీతో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో పని చేయు టైమ్ స్కేల్ యన్.యమ్.ఆర్ ఉద్యోగులకు మధ్యంతర భృతిని చెల్లించుటకు తేది: 06-07-2019న మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్ నందు చేసిన తీర్మానము నెం.1745ను

మరియు టైమ్ స్కేల్ యన్.యమ్.ఆర్ ఉద్యోగులకు IR ను వర్తింపజేసిన ఇద్దరి బిల్స్ ను జత చేసియున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయుచూ కార్పోరేషన్ నిధుల నుండి జీతము పొందుచున్న ఉద్యోగులకు, ఫుల్ టైం కంటిన్జెంట్ ఉద్యోగులకు మరియు టైమ్ స్కేల్ యన్.యమ్.ఆర్ ఉద్యోగులకు 27% మధ్యంతర భృతిని ది.01-07-2019 నుండి వర్తింప జేయుటకు మరియు G.O.Ms.No.60 Finance (PC and TA) Dept., dt.06-07-2019ను కౌన్సిల్ నందు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(Rc.C5-105000/2020)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.15-06-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.15-06-2020 సోమవారం ఉదయం గం.11.30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.15-06-2020 సోమవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము

| | |
|---|---|
| 1/6 | ఆమోదించడమైనది. |
| 2/7 | ఆమోదించడమైనది. |
| 3/8 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.